వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

### ప్రొద్దుటూరు బిజెపి జనసేన టిడిపి

# ఉమ్మడి అభ్యర్థిగా వరద

## ఉత్కంఠకు తెర తీసిన టిడిపి అధిష్టానం



ప్రొద్దుటూరు, మార్చి 14, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు బిజెపి, జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేరు ప్రకటించడంతో ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న టిడిపి శ్రేణులకు ప్రజలకుతెర తీసినట్లైంది. బుధవారం తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా 34మంది పేర్లను పొందుపరుస్తూ రెండవ జాబితా విడుదల చేసింది. ప్రొద్దుటూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థుల రేసులో టిడిపి



ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిలు ఉన్న సంగతి తెలిసిందే. మొదటి నుండి టిడిపి అధిష్టానం గెలుపు గుర్రాలకే అభ్యర్థిత్వం ఖరారు చేస్తామని ప్రకటిస్తూనే ఉంది. అందులో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం బిజెపి, జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా నంద్యాల వరదరాజుల రెడ్డికి ఖరారు చేశారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియోజకవర్గ పరిధిలో పలు రకాల సర్వేల ఆధారంగావరద అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రతి సర్వేలోనూ మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అభ్యర్థిత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డినిటిడిపి అభ్యర్థిగా ప్రకటించిన మరుక్షణమే ఆయన అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తల సంబరాలు అంబరాన్నంటాయి. బాణాసంచా పేల్చుతూ ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకుంటూ వరదకు శుభాకాంక్షలు తెలిపారు. కాబోయే ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అని నినాదాలు చేశారు. ఈ సంధర్భంగా మీడియాతో వరద మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల వల్లే తనకు టిడిపి అభ్యర్థిత్వం దక్కిందని, తనపై ఎంతోనమ్మకంతో అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుకు మరియు రాష్ట్ర నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే అమరావతిలోస్వయంగా వారిని కలిసి ధన్యవాదాలు తెలియజేస్తానన్నారు. అలాగే స్థానిక టిడిపి నాయకులు ప్రవీణ్‌రెడ్డిని, సీఎం సురేష్‌నాయుడులతో కలిసి చర్చించి అందరిని కలుపుకొని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలంటే తెలుగుదేశం అని ప్రజలకు వివరిస్తానన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తెలుగుదేశంజెండా ఎగరవేసి చంద్రబాబుకు కానుకగా అందిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే
## జైలు శిక్ష సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫకురుద్దీన్

కడప కలెక్టరేట్, మార్చి 14, ప్రభాతవార్త: లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే జైలు శిక్ష తప్పదని, అలాగే లింగ నిర్ధారణ పరీక్ష చేసే ఆయా స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకొని, డాక్టర్ల వైద్య వృత్తిని శాశ్వతంగా రద్దు చేయడమే కాకుండ జైలు శిక్ష తధ్యమని, డి ఎల్ ఎస్ ఏ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫకురుద్దీన్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో జిల్లా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, డి ఎంహెచ్వో డాక్టర్ నాగరాజ్ అధ్యక్షతన, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ మాతా శిశు మరణాల నిర్మూలన పై, సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డి ఎల్ ఎస్ ఏ సెక్రెటరీ, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫకురుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డలను రక్షించుకోవాలంటే ఎక్కడ కూడా లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా చేయాలన్నారు. గర్భ స్రావాలు జరగకుండా ఆపాలనా అందఉకోసం ప్రజల్లో విస్త ృత ప్రచారం, అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా అంగన్వాడి వర్కర్లు, ఆశా వర్కర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శిలకు ప్రధాన భాగస్వామ్యం కల్పించాలన్నారు. గర్భస్థ శివు మరణాలను అరికట్టడం ద్వారా లింగ నిష్పత్తిలో అనుమానతలు తొలగించడంతో పాటు సమాజంలో శ్రీ నిష్పత్తి పెంపుదల సాధ్యమవుతుంది అన్నారు.

# తెదెపా అభ్యర్థుల రెండవ జాబితా విడుదల

## కడపలో ఇద్దరు, అన్నమయ్య జిల్లాలో ఒక అభ్యర్థి కొలిక్కిరాని రాజంపేట

కడప, ప్రభాతవార్త బ్యూరో, 14: తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల రెండవ జాబితా గురువారం విడుదల చేశారు. ఇందులో కడప జిల్లా ప్రొద్దుటూరుకు నంద్యాల వరదరాజులరెడ్డి, కమలాపురం పుత్తా చైతన్యరెడ్డిల పేర్లు ప్రకటించగా, అన్నమయ్య జిల్లా మదనపల్లికి షాజహాన్ బాషాను ప్రకటించారు. మిగిలిన స్థానాలను మూడవ విడతలో ప్రకటించనున్నారు. జమ్మలమడుగు, బద్వేల్ స్థానాలను బిజేపికి, కోడూరు జనసేనకు కేటాయించారు. రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిత్వం కొలిక్కిరాలేదు. ఇక్కడ పోటీ తీవ్రంగా ఉండటంతో ఆ పార్టీ అధిష్టానం ఎటూ తేల్చుకోలేకపోతోంది. కమలాపురంకు పుత్తా నరసింహారెడ్డి పేరును ప్రకటిస్తారని అనుకున్నప్పటికీ ఆయన కుమారుడు పుత్తా చైతన్యరెడ్డి వైపే మొగ్గు చూపారు. అదేవిధంగా ప్రొద్దుటూరులో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఎంతో ఆశగా ఉండినప్పటికీ సర్వేల ఆధారంగా వరదరాజులరెడ్డినే ఖరారు చేశారు. మొదటి విడతలో ప్రకటించిన అభ్యర్థులు ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్నారు. కొన్నిచోట్ల టిక్కెట్టు రాని నేతలు తిరుగుబాటు బాహుట ఎగురవేశారు. దీంతో



అసంతృప్తి నేతలను బుజ్జగించే ప్రయత్నం ఆ పార్టీ నేతలు చేస్తున్నారు. ఇంకా ఎంపీ అభ్యర్థుల పేర్లు ప్రకటించకపోవడంతో కొంత మంది నేతలు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు.

# మత్తులో జోగుతున్న యువత

ఖాజీపేట, మార్చి 14, ప్రభాతవార్తం గంజాయి మత్తుతో యువత చిత్తవుతోంది. గంజాయి వ్యసనానికి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుంటోంది. చదువుకునే విధ్యార్థులు, ఉన్నత ఉద్యోగాలు సాధించాల్సిన యువతగంజాయికి అలవాటు పడి తమ బంగారు భవితను చేజేతుల నాశనం చేసుకుంటుంన్నారు. కుటుంబానికి మంచి పేరు తెస్తాడని తల్లిదండ్రులు కన్న కలలను వమ్ము చేస్తున్నారు. ఖాజీపేట మండల పరిధిలో కొంతమందియువత గంజాయి వ్యసనానికి అలవాటు పడ్డారు. కొన్ని నెలలుగా గ్రామ శివారులోని ఇటుక బట్టీలు, వంకల సమీపంలో యువకులు గంజాయి సేవిస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక బీసీ కాలనీలోని ఇటుకట బట్టిల సమీపంలోకొంతమంది యువత నిత్యం గంజాయి మత్తులో జోగుతున్నారని స్థానికులు "వార్త" తో అన్నారు. మండలానికి చెందిన కొందరు బద్వేలు, కమళాపురం, మైదుకూరు తదితర ప్రదేశాల నుంచి రహస్యంగా ఖాజీపేటకు గంజాయితరలిస్తున్నట్లు సమాచారం. ఒక్కో గంజాయి ప్యాకెట్ 200 నుంచి 500రూపాయలకు విక్రయిస్తున్నారని, గంజాయిని కొనుగోలు చేసిన యువత దానిని పొడిగా చేసి సిగరెట్ల రూపంలో తీసుకుంటున్నట్లు వినికిడి. మండలకేంద్రంలో ఇంత జరుగుతున్న పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.



కొద్ది రోజుల క్రితం గంజాయి మత్తులో ఓ యువకుడు ఖాజీపేట పోలీస్ స్టేషన్‌కు సమీపంలో ఉన్న చెట్టుపైకి అర్ధరాత్రిఎక్కినానాహంగామా సృష్ంచాడు. దాదాపు నాలుగు గంటల పాటుఅధికారులను ముప్పు తిప్పలు పెట్టాడు. గంజాయికి బానిసైన యువతను చెడు మార్గంలోకి వెల్లకుండా పోలీసులు నిరోధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# ప్రజా సేవ చేయడమే నా ధ్యేయం

## - ఒక్కఛాన్స్ ఇవ్వండి - మండిపల్లి

రాయచోటిటౌన్, మార్చి 14, ప్రభాత వార్త : రాయచోటి నియోజకవర్గంలో ప్రజా సేవ చేయడమే నా ధ్యేయమని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఓటర్లను కోరారు. రాయచోటి పట్టణం 9,10 వార్డుల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పలు చోట్ల రాంప్రసాద్‌రెడ్డికి అభిమానులు సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆలోచించి అభివృద్ధి చేసే వారికి అందుబాటులో ఉండే వారికి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. పేద ప్రజల అభ్యున్నతికి ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అన్ని వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఒక్కఛాన్స్ అంటూ ప్రజలను మభ్యపెట్టే అధికారం చేపట్టి వైసిపి ఉన్నత వర్గాల అభివృద్ధికి సహాయపడుతుందని తెలిపారు. ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కుమారుడు రాహుల్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అన్వర్‌బాష, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



**దయాలసిస్ ఆడబిడ్డకు ఆర్థిక సాయం**

రామాపురం మండలం రాచపల్లి పంచాయతీ బీదవాండ్లపల్లెకు చెందిన దొడ్డి రమణ కుమార్తె డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలిసి రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గణేష్ ద్వారా రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా అందజేశారు.

## మహిళలకు చేయూత జగనన్న ప్రసాదించిన ఆయుధం
### - ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



తంబళ్లపల్లె, మార్చి 14, ప్రభాతవార్త: రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలు స్వశక్తితో ఆర్థిక సమానత్వం సాధించడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వారి చేతికి చేయూత కార్యక్రమం ఓ ఆయుధంలా నిలిచిందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ప్రశంసించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నాలుగు మండలాల చేయూత చెక్కుల పంపిణీ, జగనన్న పక్కా గృహాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ, వాలంటీర్ల సన్మాన కార్యక్రమాలు విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేడు ప్రతి గడపలో దేశంలోనే ఎక్కడా లేని విధంగా మహిళామతల్లులకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత దక్కించుకున్నట్లు చెప్పారు. నేడు రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు తాండవిస్తున్నాయని మరో మారు ముఖ్యమంత్రిగా ఆయనను గెలిపించుకోవాలని మహిళల హర్షధ్వానాల మధ్య కోరారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో అభివృద్ధి పథకాలతో పాటు సంక్షేమ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిల సహకారంతో నిష్పక్షపాతంగా అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించాలని మరో మారు తనకు అవకాశం ఇస్తే తంబళ్లపల్లె రూపురేఖలు మార్చి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతానని ఘంటాపథంగా తెలిపారు. అదే విధంగా జగనన్న లేఅవుట్లలోని పక్కా గృహాలకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ కోటిరెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, సర్పంచ్‌లు శ్రీనివాసులు, నీలూఫర్, ఎంపీటీసీలు సరోజమ్మ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మల్లయ్యకొండ చైర్మన్ కేఆర్ మల్‌రెడ్డి, అన్నగారిపల్లి జయసింహారెడ్డి, ఎంపీడీవో కృష్ణమూర్తి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఏవో ఆనంద్‌కుమార్, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, మండలంలోని అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సీసీలు, వైకాపా నాయకులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమం
### ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి,,

మైదుకూరు మార్చి 14, ప్రభాతవార్త : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మైదుకూరు మండలంలోని నంద్యాలం పేట-1సచివాలయం పరిధిలోని పెద్దశెట్టివల్లె, నంద్యాలంపేట, నంద్యాలంపేట యస్.సి.కాలనీ గ్రామాలలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి గ్రామ ప్రజలు, అభిమానులు, మహిళలు పూలమాలతో సత్కరించి, బాణసంచాపేల్చిస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా అందుతున్నాయో అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి గ్రామాలలోని అన్ని ఇండ్లకు తిరిగి లబ్ధిపొందుతున్న కుటుంబాలను కలుసు కోవడంతో పాటు వైయస్ జగన్మోహన్ రెడ్డి సంతకంచేసిన బుక్‌లేట్ ను అందజేశారు. ఈసంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి పేదలకష్టాలు తెలుసుకొని వారి సంక్షేమం కోసం నవరత్నాలు పథకాలను ప్రశే పెట్టి ఎటువంటి అవినీతికి తావులేకుండాపారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మైదుకూరు ఎంపిపి థామస్, ఎప మండలాధ్యక్షులు ఉటుకూరు రఘురామిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మెన్ శ్రీమన్నారాయణరెడ్డి, అట్లూరుసుబ్బారెడ్డి, మహబూబ్‌షరీఫ్, జ్యేష్టాది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



### ఖాళీ బిందేలతో మునిసిపాలిటీని
# మట్టడించిన మహిళలు



మైదుకూరు మార్చి 14, ప్రభాతవార్త : మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని పాతపాలెం గ్రామంలో గత 15రోజులనుండి నీరు రావడం లేదని గురువారం ఖాళీ బిందేలతో పాతపాలెం మహిళలు మునిసిపాలిటీని ముట్టడించారు. నీళ్ల రాకపోవడం వలన పశువులు, మనుషులు తీవ్ర ఇబ్బందికి లోనవుతున్నారన్నారు. ట్యాంకర్లతో వచ్చే నీళ్ల దేనికిసరిపోవడం లేదని, కావున వేంటనే కమీషనర్ మాకు నీళ్లు తెప్పించవలసినదిగా కోరారు. కమీషనర్ లేక పోవడంతో అక్కడే ఉన్న ఏఈ అక్కడికి వచ్చి రెండు రోజులలోపల మీ గ్రామంలో బోరు వేయించి త్రాగునీటి సౌకర్యం కల్పిస్తానని హామి ఇవ్వడంతో వారు వెనక్కి తగ్గారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు రఘురామిరెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపనకై పూరించిన సమర శంఖం జనసేన పార్టీ ఎల్లటూరు శ్రీనివాసరాజు

రాజంపేట, మార్చి 14, ప్రభాతవార్త: ఉమ్మడి కడప రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం(యల్లటూరు భవన్)నందు జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో జనసేన 11 ఆవిర్భావం దినోత్సవం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, జనసైనికుల సమక్షంలో జెండా ఆవిష్కరించి స్వీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా వెళ్తూ జనసైనికులకు, జనసేన నాయకులకు, వీరుమహిళలకు జనసేన పార్టీ 11 ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ సరవజన హితం, సదా ప్రజా పక్షం, సమ సమాజ స్థాపనకై, పూరించిన సమర శంఖం, అని ఇదీ జనసేన పార్టీ ప్రస్థానం అని తెలుపుతూ నవశకానికి మనదైన శైలిలో ముద్ర వేస్తూ, సుపరిపాలనే ధ్యేయంగా రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి కొరకు, ప్రజాశ్రేయస్సు కోసం జరగబోయే రేపటి ఎన్నికల తుదిపోరులో గెలుపు బాటకై, రెట్టించిన ఉత్సాహంతో ముందుకు వెళతీమని ఎల్లటూరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట్ శివప్రసాద్, నాసర్ ఖాన్, భీమినేని రమేష్, పత్తి నారాయణ, కటారు బాబు, రాజేష్ వర్మ, ఆకుల చలపతి, నారదాసు రామచంద్ర, కసాయప్ప, మౌల, కోళాటం హరికృష్ణ, బండ్ల నాగరాజ, నంద్యాల హరి, ఏనుగుల మల్లి, గాజుల మల్లికార్జున, ముత్యాల చలపతి, పూల మురళి, నామాల శంకర, కోళాటం నరసింహ, భారతాల ప్రశాంత్, తిప్పాయపల్లె ప్రశాంత్, వెంకటసుబ్బయ్య మల్లికార్జున, సుధాకర్, శ్రీకాంత్, మహేష్, నాని, గణి, వంశీ, చంద్రశేఖర్, బాలజి, శ్రీను, సాయి రాజు, మురళి, విష్ణు, కార్తిక్, పెంచలయ్య, హరిబాబు, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# మదనపల్లె టిడిపి అభ్యర్థిగా షాజహాన్‌బాషా

**మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :** మదనపల్లె నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎం.షాజహాన్‌బాషాను ప్రకటిస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గురువారం వెల్లడించారు. జనసేన, బిజెపి, టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా ఆయనను ప్రకటించారు. గతంలో ఆయన ఉమ్మడి రాష్ట్రంలో 2009నుంచి 14వరకు కాంగ్రెస్ పార్టీలో అధికారంలో ఉన్నప్పుడు మదనపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా వ్యవహరించారు. మళ్ళీ ఆయన 2023లో తెలుగుదేశంలో పార్టీలో చేరి మైనార్టీ కోటా కింద ఎట్టకేలకు టిక్కెట్టు దక్కించుకొన్నారు. నియోజకవర్గంలో ఆయన గెలుపు తథ్యమంటూ టిడిపి, నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు బైక్‌ర్యాలీ నిర్వహించి పట్టణంలో సంబరాలు జరుపుకొన్నారు. వైకాపా, టిడిపి రెండు పార్టీల్లోనూ మైనార్టీ వర్గానికి చెందిన నాయకులకు ఎమ్మెల్యే టిక్కెట్లు దక్కడంతో గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు.



# 21వ శతాబ్ధపు మేధావి కారల్ మార్క్స్

## - ఆర్‌సీపీ రాష్ట్రష కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి



కడప వైద్యవిభాగం, మార్చి 14, ప్రభాతవార్త: పోరాడితే పోయేది ఏమీ లేదని బానిస సంకెళ్ళ తప్ప అనే నినాదంతో వారి వారి హక్కులను వారు పొందడానికి కార్మికులను, ప్రజలను అత్యంత శక్తివంతమైన పోరాట వీరులుగా అగ్నిని రగిల్చిన కమ్యూనిస్టు మహోపాధ్యాయుడు సిద్ధాంత రూపకర్త, తత్వ ఆర్థికవేత్త 21వ శతాబ్దపు అపర మేధావి కామ్రేడ్ కారల్ మార్క్స్ అని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. కారల్ మార్క్స్ రచించిన మాటలు తూటాలుగా పని చేస్తాయని ఆయన గొప్పదనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి సిద్ధరామయ్య, ఆర్‌సీపీ నగర కార్యదర్శి మగ్బుల్ బాషా, నగర కార్యదర్శి వర్గ సభ్యులు మదగలం ప్రసాద్, చాపల సుబ్బరాయుడు, ఖాసీం, రమేష్, రవి, రైతు నాయకులు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సలావుద్దీన్ ముమ్మర ప్రచారం



కడప వైద్యవిభాగం, మార్చి 14, ప్రభాతవార్త: ప్రముఖ సంఘ సేవకుడు, కాంగ్రెస్ నేత సయ్యద్ సలావుద్దీన్ నగరంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కడప నగరంలోని బుచ్చాల్ స్ట్రీట్, నురాని మసీదు వద్ద ముస్లిం మైనార్టీలకు కరపత్రాలను పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఆయన కోరారు. టీడీపీ, జనసేన, వైసీపీ, బీజేపీలు ఓట్ల కోసం కుల రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. కడప నియోజకవర్గంలోని ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, రాబోయే ఎన్నికల్లో తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపిస్తే కడప నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

# సైనిక్ స్కూలుకు 16 మంది

## దిన్నెపాటి బసిరెడ్డి, వికాస్ విద్యార్థులు అర్హత



కడప వైద్యవిభాగం, మార్చి 14, ప్రభాతవార్త: ఆల్ ఇండియా సైనిక్ స్కూలు ప్రవేశ పరీక్షలో శ్రీ దిన్నెపాటి బసిరెడ్డి కోచింగ్ సెంటర్ విద్యార్థులు 16 మంది రాత పరీక్షలో అర్హత సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ శ్రీ దిన్నెపాటి బసిరెడ్డి తెలిపారు. ఇందులో 14 మంది బాలురులు, ఇద్దరు బాలికలు ఎంపికైనట్లు తెలిపారు. ఈ విజయానికి ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో కృషి చేశారని విద్యార్థుల విజయం పట్ల సంస్థ కోఆర్డినేటర్ శశికళ హర్షం వ్యక్తం చేశారు.

# యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని

## దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

## - స్వీప్ స్పెషల్ ఆఫీసర్ జేడీ అగ్రికల్చర్ నాగేశ్వరరావు




కడప వైద్యవిభాగం, మార్చి 14, ప్రభాతవార్త : యువతలో నాయకత్వ లక్షణాలను వెలికి తీసేందుకు నైబర్ హుడ్ యూత్ పార్లమెంటు లాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని స్వీప్ స్పెషల్ ఆఫీసర్ వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్ర, కడప ఆధ్వర్యంలో సాయికృప నర్సింగ్ కాలేజీ, ఆడిటోరియం నందు జిల్లా స్థాయి నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ జనాభాలో సింహ భాగం అయిన యువత కేవలం 2. శాతం మంది మాత్రమే పార్లమెంటులో ఉన్నారన్నారు. యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రభుత్వాలను ఏర్పాటు చేసి చట్ట సభల్లోకి వెళ్లి చట్టాలను రూపొందించాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని మంచి నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. స్టెప్ ముఖ్య కార్యనిర్వహణాధికారిణి సాయి గ్రేస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క యువత రాజకీయాల్లోకి రావాలని యువత కేవలం వృత్తిపరమైన విద్యనే కాకుండా చట్టసభల్లో అడుగుపెట్టి మార్పు తీసుకురావాలని సూచించారు. నెహ్రూ యువకేంద్రం అధికారి మణికంత, సాయికృప నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ విద్య నాగభూషణ్‌లు ప్రసంగించి యువతకు ఓటు విలువ గురించి దిశా నిర్దేశం చేశారు. యూత్ పార్లమెంటులో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన యువతకు జ్ఞాపికలు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణమ్మ, శంకర్, నెహ్రూ యువకేంద్ర వాలంటీర్ దినేష్, కల్యాణి, పుష్పలత, రజియా, భారతి, నాగలక్ష్మి, మరియు 300 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

# 37వ డివిజన్‌లో బాబూ స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ



కడప వైద్యవిభాగం, మార్చి 14, ప్రభాతవార్త : కడప నగరంలోని 37వ డివిజన్ వార్త కార్యాలయం నుంచి కడప నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్పగారి మాధవిరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బాబూ స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించారు. ఈ సందర్భంగాఆమెమాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువరాజ్, జాకీర్, మన్సూర్, అప్సర్‌ఖాన్, గంగిశెట్టి, వెంకటేశ్వర్లు, రమణ, పాలంపల్లి సుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన 11వ వార్షికోత్సవ వేడుకలు,



మైదుకూరు మార్చి 14,ప్రభాతవార్త : జనసేన పార్టీ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మైదుకూరు మునిసిపాలిటీపరిధి జనసేనాపార్టీకార్యాలయంలో నాయకులు,కార్యకర్త లు కలిసి కేక్ కట్‌చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో (రిటైర్డ్ కల్నల్)కందనూరు గోపి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు.అనంతరం చిలుంగారి కృష్ణమూర్తి,మిత్రబృందం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశ కార్యాలయం ప్రారంబించారు,

# జగనన్న పాలనతోనే

## రాష్ట్రాభివద్ధి పెద్దిరెడ్డి సుధీర్‌కుమార్‌రెడ్డి

కేవి.పల్లె, మార్చి 14 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివద్ధి బాటలో నడుస్తుందని పీలేరు, కేవి.పల్లె ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వగళ్ల గ్రామ పంచాయతీలోని గ్రామ సచివాలయం, ఆర్‌బీకే కేంద్రం , వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం , రక్షిత మంచినీటి పథకం కేంద్రాలను సర్పంచి రెడ్డికాంతమ్మచే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వందశాతం నెరవేర్చడం జరిగిందని ప్రభుత్వ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేయడం జరిగిందన్నారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి వైకాపాను అధికారంలోకి తీసుకొస్తే రాష్ట్రం మరింత అభివద్ధి చెందుతున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ, జడ్పీటీసీ గజ్జల శ్రుతిశీనురెడ్డి, కోఆప్షన్ సభ్యులు సైఫుల్లాఖాన్, మండల సచివాలయ కన్వీనర్ సతీష్‌రెడ్డి, రామకొండారెడ్డి, రఘునాథరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మహేష్, శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పీలేరు, మార్చి 14ప్రభాతవార్త: మండలంలోని శివరామపురం బెస్తపల్లెలో పీలేరు జనసేన మరియు తెదేపా నాయకులు ఘనంగా గురువారం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి కలపరవి , పీలేరు మండల అధ్యక్షులు మోహన్‌కష్ణ ఆధ్వర్యంలో అట్టహాసంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో జనసేన- తెదేపా- బాజాపాల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని అసెంబ్లీలో చూడటమే మా నాయకుల ప్రథమ లక్ష్యం అని తెలియజేవారు. ఈకార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు నారే సతీష్‌కుమార్, సుభాష్, జనసేన నాయకులు గురుమోహన్ గజేంద్ర, విగ్నేష్, రెడ్డి ప్రసాద్, గణేష్, రాజేష్ బాలు తదితరులు పాల్గొన్నారు.



# అక్షర కోచింగ్‌సెంటర్ విజయకేతనం



పీలేరు, మార్చి 14 ప్రభాతవార్త: 2023-2024 సంవత్సరానికి జరిగిన సైనిక్‌స్కూల్ ప్రవేశ పరీక్షలో పీలేరు అక్షర కోచింగ్ సెంటర్ విద్యార్థులు 28 మందికి 22 మంది అర్హత సాధించారు. అందులో కె.వెంకట కార్తికేయ (243) మార్కులు సాధించి నట్లు కోచింగ్‌సెంటర్ నిర్వాహకులు విజయగోపాల్‌రెడ్డి తెలిపారు. అలాగే 220 మార్కులతో ఆరుగురు విద్యార్థులు అర్హత సాధించారు. గత 10 సంవత్సరాలుగా అక్షర కోచింగ్ సెంటర్ నుంచి నవోదయ, సైనిక్‌స్కూల్ ప్రవేశపరీక్షలకు శిక్షణ తీసుకున్న విద్యార్థులు అర్హతలు పొందుతున్నారు.అర్హత సాధించిన విద్యార్థులను కరెస్పాండెంట్ విజయగోపాల్‌రెడ్డి అభినందించారు. అలాగే విద్యార్థులతల్లిదండ్రులు కోచింగ్ సెంటర్ నిర్వాహకులను అభినందించారు.

# వైసీపీ, టీడీపీ పథకాల కన్నా ఇందిరమ్మ అభయ హస్తం మిన్న

## - డీసీసీ మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీఖాన్



రాయచోటి గ్రామీణ, మార్చి 14, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనలో నిత్యావసర సరుకులు, పెట్రోలు, డీజిల్, విద్యుత్తు బిల్లులు, ఆర్టీసీ ఛార్జీలు, వంట గ్యాస్ ధరలు పెరిగి సామాన్య ప్రజలు బతకాలంటే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో జాతీయ కాంగ్రెస్ పార్టీ పేదలకు, మహిళల కోసం ఇందిరమ్మ అభయం పథకం తీసుకురావడం జరిగిందని ఇది మహిళలకు బంగారు వరమని డీసీసీ మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీఖాన్ అన్నారు. గురువారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి మహ్మద్ పురవీధుల్లో పలు మహిళలతో కలిసి ఇందిరమ్మ అభయం పథకం గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ పథకం ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి నెల నెలా ప్రభుత్వం రూ.5వేలు ఆర్థికసాయంఅందిస్తుందన్నారు. 5 సంవత్సరాలకు రూ.3లక్షలు లబ్ధి కుటుంబానికి చేకూరుతుందన్నారు.

# నా భర్య నుంచి నన్ను కాపాడండి

## - అన్నమయ్య జిల్లా ఎస్పీని వేడుకున్న బాధితుడు



రాయచోటి గ్రామీణ, మార్చి 14, ప్రభాతవార్త: రాయచోటి పట్టణానికి చెందిన ఒక ప్రభుత్వ ఉద్యోగి తన భార్య నుంచి రక్షణ కల్పించాలని అన్నమయ్య జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాయచోటి పట్టణం గాంధీ బజార్‌లో ఉన్న కిశోర్‌కుమార్ సుండుపల్లె ఎంపీడీవో కార్యాలయంలో టైపిస్ట్‌గా పని చేస్తున్నాడు. ఆళ్లగడ్డకు చెందిన నాగేశ్వరి అనే మహిళను 2019లో వివాహం చేసుకున్నాడు. కిశోర్‌కుమార్ ఉద్యోగరిత్యా ప్రతి రోజు సుండుపల్లెకు వెళ్లి సాయంత్రం వచ్చేవాడు. ఆ సమయంలో తన భార్య బాయ్‌ఫ్రెండ్‌తో ఇంట్లో గడిపేదని దీనిని గమనించిన కిశోర్‌కుమార్ తల్లి పెంచలమ్మ నాగేశ్వరినీ మందలించింది. ఇది మనసులో పెట్టుకొని పెంచలమ్మను కూడా తన భార్య ఇంట్లో లేకుండా చేసిందని కిశోర్‌కుమార్ ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. తన భార్య, బాయ్‌ఫ్రెండ్ నుంచి తనను కాపాడాలని ఆయన ఎస్పీని కోరారు.

# 2024 సైనిక్ స్కూలు ప్రవేశ పరీక్ష ఫలితాల్లో

## విజయ దుందుబి మోగించిన మురళీ కోచింగ్ సెంటర్



రాయచోటి గ్రామీణ, మార్చి 14, ప్రభాతవార్త : 2024 సైనిక్ స్కూలు ప్రవేశ పరీక్ష ఫలితాల్లో అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని కొత్తపేటలో గల మురళీ నవోదయ అండ్ సైనిక్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు వవిజయ దుందుబి మోగించారు. గురువారం విడుదలైన పరీక్ష ఫలితాలలో మురళీ సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్‌కు చెందిన వెంకట లిఖిత్, తుషార్‌రెడ్డి, అత్తిబ్‌లు 300 మార్కులకు 269 మార్కులతో తెలుగు రాష్ట్రాల్లో విజయకేతనం ఎగురవేశారని కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ సరితాదేవి, డైరెక్టర్ కొండూరు మురళీమోహన్‌రాజులు తెలిపారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందించారు.

# అనుమానాస్పస్థితిలో వ్యక్తి మృతి

## - టిన్నర్ ద్రావణాన్ని శరీరంపై పోసి నిప్పంటించిన వైనం



కడప క్రైం, మార్చి 14, ప్రభాతవార్త: కడప నగరంలోని తాలూకా పీఎస్ పరిధిలో రామరాజుపల్లి పరిధిలోని రామచంద్రాపురంలో నివాసం ఉంటున్న జింకా దస్తగిరి అలియాస్ మనోజ్(29) అనే వ్యక్తి గురువారం ఉదయం 10.30 గంటల సమయంలో కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఆ సంఘటనలో పోలీసుల, స్థానికుల, బంధువుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. దస్తగిరి, మహబూబ్‌బీకి హుసేన్ వలీ అలియాస్ వలీకి ముగ్గురు సంతానం. వీరిలో సోనీ 14 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. కుమార్తె మృతి విషయంలో భార్యాభర్తలిద్దరికి మనస్పర్థలు ఏర్పడ్డాయి. . ఈ క్రమంలో ఈనెల 13వ తేదీ రాత్రి 10 గంటల వరకు తల్లి, ఇద్దరు కుమారులతో కలిసి కబుర్లు చెప్పుకున్నారు. పై గదిలో సుభాన్, బయట వసారాలో తల్లి, కింద గదిలో దస్తగిరి పడుకున్నారు. 14వ తేదీన తెల్లవారుజామున ఉన్నట్లుండి కేకలు వినిపించడంతో సుభాన్ కిందకు వచ్చాడు. ఆ సమయంలో దస్తగిరి శరీరమంతా మంటలతో కాలిపోయింది. స్థానికుల సహకారంతో మంటలను ఆర్పి 108కు సమాచారం ఇచ్చారు. ఆ సమయంలో తల్లి మహబూబ్ బీ కూడా తన పెద్ద కుమారుని వద్ద ఏడుస్తూ కనిపించింది. వెంటనే దస్తగిరి కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ వార్డులో చికిత్స పొందుతూ గురువారం ఉదయం 10.30 గంటలకు మృతి చెందాడు. ఈ సంఘటనలో తల్లికి, కుమారుడికి మధ్య ఏవో మనస్పర్థలు ఏర్పడి పెయింట్ పనుల్లో ఉపయోగించే టిన్నర్‌ను చల్లి నిప్పంటించిందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఆమె పరారీలో ఉంది. ఆమె ఆచూకీ తెలిసి విచారిస్తే నిజానిజాలు బయటకు వస్తాయని పోలీసులు భావిస్తున్నారు. 2వ కుమారుడు సుభాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుసీఐ రాజా తెలిపారు.

# ముక్కారూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా

## వై.కోటలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

### - సొంత నిధులతో దాహార్తి తీరుస్తున్న నాయకులకు ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు



ఓబులవారిపల్లె, మార్చి 14, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండలం వై.కోట గ్రామంలో ప్రజలు శుభ్రమైన తాగునీరు లేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ప్రజల మనుగడకు కనీస వసతులలో ఒకటైన నీటిని కూడా ప్రభుత్వం సక్రమంగా సరఫరా చేయలేకపోయింది. ఈ విషయంపై స్పందించిన ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ.5లక్షల వ్యయంతో నూతనంగా వాటర్ ప్లాంట్ నిర్మించారు. దీని ద్వారా గ్రామస్థుల దాహార్తిని తీర్చారని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు పూలమాలలతో తప్పెట్ల మేళాలతో ఘనస్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అడిగిన వెంటనే ముక్కా రూపానందరెడ్డి సహాయం చేయడం సంతోషంగా ఉందని ఆగ్రామ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీలో 50 కుటుంబాలు రూపానందరెడ్డి సమక్షంలో చేరిక



ఓబులవారిపల్లె, మార్చి 14, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండలం అప్పుగుంటపల్లి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మమ్మ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీఅభివృద్ధికికృషిచేస్తూరైల్వేకోడూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా గెలుపునకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు పున్నాటి వాసుదేవరెడ్డి, శంకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బీకేల్లో ఎరువుల నిల్వల పరిమాణాలు,

## స్టాక్ రిజిష్టర్లను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

ముద్దనూరు, మార్చి 14, ప్రభాతవార్త: ముద్దనూరు మండలంలోని బొందలకుంట, కె.తిమ్మాపురం మరియు పెనికలపాడు-2 ఆర్బీకేలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల నిల్వల పరిమాణాలు అలాగే స్టాక్ రిజిష్టర్లనుపరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఆర్బీకేల్లో ఎరువుల నిల్వలను పరిశీలించి అనంతరం స్టార్ రిజిష్టర్‌ను పరిశీలించి సిబ్బందికి పలుసూచనలు, సలహాలు అందించడం జరిగిందని తెలిపారు. సకాలంలో అన్ని రిజిష్టర్లు సక్రమంగా రాజీ అప్డేట్ చేసి పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆయా ఆర్బీకేల సిబ్బంది పవన్‌కుమార్, జ్యోతి, ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.



# పౌష్టికాహారంతోనే పిల్లలకు ఆరోగ్యం ఐసిడిఎస్ పీడి శశికళ




మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త : పౌష్టికాహారంతో పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శశికళ తెలిపారు. గురువారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో పోషన్‌పక్వాడా, పోషన్ పక్షత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమం ఈనెల 23వరకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో జరుగుతుందని రోజువారి కార్యక్రమంలో తల్లులను పిలిచి పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం తెలియజేయాలని పిడి కార్యకర్తలకు తెలియజేశరాఉ. ఈ సందర్భంగా ఆరోగ్యవంతులైన ముగ్గురు బిడ్డలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఓటుహక్కు వినియోగంపై పీడి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తల పరిధిలో ఉన్నటువంటి ఓటర్లకు ఓటుహక్కు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ సుజాత, పోర్డు సంస్థ రాధారాణి, డాక్టర్ భార్గవి, కీర్తిప్రియ, విష్ణు, సూపర్‌వైజర్లు శాంతమ్మ, రమణమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి రెండవ జాబితాతో పెరిగిన జోష్

## పార్లమెంటరీ నేత ఆర్‌జె.వెంకటేష్



మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల రెండవ జాబితాను గురువారం విడుదల చేయడంతో కార్యకర్తల్లో జోష్ పెరిగిందని రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. గురువారం నిమ్మనపల్లె సర్కిల్‌లోని కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబునాయుడు 34అసెంబ్లీ స్థానాలకు టిడిపి అభ్యర్థులను నిర్ణయిస్తూ జాబితాను విడుదల చేయడంతో పార్టీశ్రేణుల్లో జోష్ పెరిగిందన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమితో నియమించిన అభ్యర్థులను గెలిపించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావాలన్నారు. ప్రజావ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధిచెప్పి టిడిపిని గెలిపించాలని కోరారు. మదనపల్లె నియోజకవర్గంలో షాజహాన్‌బాషా గెలుపుకు శాయశక్తులా కృషి చేయాలన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త :స్వామినాథన్ కమిటీ సిపారసు ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధర చట్టం తీసుకువచ్చి నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఏఐటియుసి కౌన్సిల్ సభ్యులు దేవా పట్టణ సెక్రటరీ తిరుమలప్పలు తెలిపారు. గురువారం మార్కెట్‌యార్డు వద్ద ఏఐటియుసి రైతు సంఘం నాయకులతో కలసి నిరసనలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 2021వరకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు పరచకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తొందన్నారు. లేబర్ కోడ్‌లను రద్దు చేసి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ప్రసాద్, నాగరాజు, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఇందిరమ్మ అభయ హస్తం

## నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్



మదనపల్లె, మార్చి 14 ప్రభాతవార్త: ఇంటింటికి ఇందిరమ్మ అభయ హస్తం పేరిట ప్రతి పేద కుటుంబానికి రూ.5వేలు ప్రతినెలా ఇచ్చే కార్యక్రమంపై కరపత్రాలను పంపిణీ చేశారు. గురువారం రూరల్ మండలంలోని అంకిశెట్టిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఇంటింటి కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజాసంక్షేమ పథకాలు వెల్లువులా ప్రవేశపెడుతారన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందతన్నారు. కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధాని అయితే రాష్టానికి ప్రత్యేక హోదా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రత్యేక హోదా వస్తేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు వై.సురేంద్రరెడ్డి, నాయకులు రవీంద్ర, నాగరాజు, మహబూబ్‌పీర్, వెంకటరమణ, మహమ్మద్‌అలీ, ఈశ్వరమ్మ, సోముశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భాష్యంస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ దినోత్సవం



మదనపల్లెక్రైం, మార్చి 14 ప్రభాతవార్త : పట్టణంలోని భాష్యం స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం జోనల్ ఇన్‌చార్జ్ లక్ష్మణ్ ఆదేశ్యాల మేరకు ఈ దినోత్సవాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బి.సునీల్ మాట్లాడుతూ ప్రాథమిక విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. భవన నిర్మాణానికి పునాదులు ఎంత అవసమరో విద్యార్థుల జీవితానికి ప్రాథమిక విద్య అంత అవసరమన్నారు. భాష్యం స్కూల్ గ్రాడ్యుయేషన్ దినోత్సవం తన బాల్యంను గుర్తు చేసిందన్నారు. ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రైమరీ విద్యార్థులకు సబ్జెక్ట నాలెడ్జ్‌తో పాటు డ్యాన్స్, అటాకస్, డ్రాయింగ్, కంప్యూటర్ శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లును అందజేశారు. అంతకుముందు చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్‌షారిబీ,చాంప్స్ హెచ్‌ఎం శ్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాణాసంచా పేల్చిన జిన్నా రోడ్డు టిడిపి అభిమానులు

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త: నంద్యాల వరదరాజుల రెడ్డికి టిడిపి టికెట్ కేటాయించడంతో స్థానిక జిన్నా రోడ్డులోని జిన్నా రోడ్డు బ్రదర్స్ జిలాని బాష, మహమ్మద్ ఆధ్వర్యంలో వారి జన సమూహంకరతాల ధ్వనులు చేస్తూ పెద్దఎత్తున బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల వరదరాజుల రెడ్డిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీఎల్‌ఓపై చర్యలకు ఈసీ తాఖీదు

## ఓటు తిరస్కరణపై ఈసీని ప్రశ్నించిన పౌరుడు

ఖాజీపేట, మార్చి 14, ప్రభాతవార్త: ఓటరు ధరఖాస్తును తిరస్కరించిందన్న కారణంగా ఓ బీఎల్‌ఓపై విచారణతో పాటు చర్యలు కోరుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్‌కు తాఖీదు పంపింది. ఓటు హక్కు కోసంఓ పౌరుడు చేసుకున్న ధరఖాస్తును బీఎల్‌ఓ తిరస్కరించడంపై ఆగ్రహించిన అతను సంజాయిషీ కోరుతూ నేరుగా ఎన్నికల సంఘానికి మెయిల్ ద్వారా లేఖ రాసిన సంఘటన ఒకటి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెలితే..ఖాజీపేట మండలం దుంపలగట్టు గ్రామానికి చెందిన ఆదినారాయణ రెడ్డి అనే వ్యక్తి తన గ్రామంలో ఓటు హక్కు కోసం ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకున్నారు.ధరఖాస్తు తిరస్కరణపై వివరించే ప్రయత్నం చేసినా స్పందించని బీఎల్‌ఓ నిరక్షరాస్యుల పట్ల నడుచుకునే విధానంపై ఆలోచన చేయాలని లేఖలో ఘాటుగా స్పందించారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదినారాయణ రెడ్డి రాసిన మెయిల్ సారాంశాన్ని పొందుపరుస్తూ సదరు బీఎల్‌ఓపై విచారణ చేపట్టి అనంతరం తీసుకునే చర్యలపై వివరణ ఇవ్వాలంటూ ఈనెల 6న జిల్లా కలెక్టర్‌కు తాఖీదు పంపించారు.ఓట్ల నమోదులో బీఎల్‌ఓల పనితీరుపై ఇప్పటికే అనేక అనుమానాలు నెలకొన్న నేపథ్యంలో ఎన్నికల సంఘం జిల్లా అధికార యంత్రాంగానికి లేఖ రాయడం మండలంలో చర్చనీయాంశమైంది

# తోపుడుబండ్ల చిరు వ్యాపారులకు వైసీపీ గొడుగుల పంపిణి



ప్రొద్దుటూరు, మార్చి 14, ప్రభాతవార్త: ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సేవాస్ఫూర్తితో పట్టణంలోని తోపుడుబండ్ల చిరు వ్యాపారులకు చేతివృత్తుల వారికి వేసవికాం కావడం చేత వడదెబ్బ తగలకుండా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకిచెందినపెద్ద గొడుగులను గురువారం పంపిణి చేశారు. పట్టణంలోని ప్రజలకు ఎవరికి కష్టాలు వచ్చినా సేవ చేయడంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ముందువరుసలో ఉంటారని వైసీపీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీసీ నాయకులు పాతకోట బలరాం రెడ్డి, రామాపురం యాకోబ్, అక్రమ్, శ్రీ క్యాటరింగ్ అధినేత శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు, మార్చి 14, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని 21మందికి సీఎం సహాయనిధి క్రింద 34లక్షల 50వేల రూపాయల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేతులమీదుగాగురువారం స్దానిక మున్సిపల్ కార్యాలయంలో పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ ద్వారా లబ్ది చేకూరడమే కాకుండా ఎంతో మందికి సీఎం సహాయనిధి కింద నిధులు మంజూరు చేస్తున్నామన్నారు.పేద, మధ్య తరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని తెలిపారు. ఇప్పటికే ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎంతోమందికి కొన్ని కోట్ల రూపాయలు చెక్కులనుపంపిణి చేశామన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.



## టిడిపి పాలనలో చేసిన అభివృద్దిని ప్రజలకు చెప్పి ఓటు అడగండి
## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మార్చి 14, ప్రభాతవార్త:**



2014-19 చంద్రబాబు పాలనలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో ప్రజలకు స్పష్టం చేసి ఎన్నికలలో పోటీ చేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిడిమాండ్ చేశారు. గురువారం ఐదో వార్డు వైసీసీ ఇంచార్జ్ కామిశెట్టి బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి కుమారుడు రాచమల్లురాఘవేంద్రారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ప్రతి గడపకు వెల్లి వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల లబ్దిని వివరిస్తూ రాబోయే ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైయస్సార్ కాంగ్రేస్ పార్టీనిఅధిక మెజార్టీతో గెలిపించాలని వారు అభ్యర్ధించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో చంద్రబాబు పాలనలె చెప్పుకోదగ్గ ఒక్క అభివృద్ధి కార్యక్రమమైనా చేపట్టారా అని టిడిపినాయకులను నిలదీశారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏమి చేశామని ఓటు అడిగేందుకు వెలుతున్నారని ప్రశ్నించారు. జగనన్నా సంక్షేమ పధకాల ద్వారా ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని భావిస్తేనే తిరిగి వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్‌చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర రజకుల కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటి సభ్యులు కాకర్ల నాగేశారెడ్డి, నాల్గవ వార్డు కౌన్సిలర్ వరికూటిఓబుల్ రెడ్డి, మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి, రాక్సన్ రాఘవరెడ్డి, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డీసీసీ బ్యాంక్ నూతన భవనానికి ఎమ్మెల్యే రాచమల్లు భూమిపూజ

**ప్రొద్దుటూరు, మార్చి 14, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు పట్టణంలోని డీసీసీ బ్యాంక్ అత్యాధునిక వసతులతో నూతన భవనానికి గురువారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీ రాణితో కలిసిభూమిపూజ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైఎంఆర్ కాలనీలో ప్రస్తుతం డిసిసి బ్యాంకు ఉన్న స్ధానంలో అధునాతన భవనాన్ని నిర్మించి, వేగంగా ఖాతాదారుల సేవలకుఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. అనంతరం ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి మాట్లాడుతూ దాదాపు 50సంవత్సరాల క్రితం ప్రొద్దుటూరు పట్టణంలో డిసిసి బ్యాంకు భవనాన్ని నిర్మించారని, ప్రస్తుతం అది పాతబడి ఖాతాదారులకు ఇబ్బంది కరంగా మారందని వివరించారు. ఈ తరుణంలోనే ఈ భవనాన్ని నూతనంగా నిర్మించేందుకు ఎమ్మెల్యే రాచమల్లు చేతులమీదుగా భూమిపూజ చేసినట్లు తెలిపారు. ఈ భవననిర్మానం 8నెలల్లో పనులు పూర్తి అవుతాయన్నారు. లాకర్ రూములను అలాగే ఉంచి నిర్మాణం చేపట్టి, భవనం పూర్తయిన తర్వాత లాకర్ రూములను నిర్మిస్తామని, ఇక్కడ ఖాతాదారుల సేవలకు ఎటువంటి ఇబ్బంది లేకుండాకంటైనర్ల ద్వారా సేవలు కొనసాగిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, వైసీపీ నాయకులు, డిసిసి బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## విద్య ఉద్యోగాలలో మహిళలు రాణించాలి

**దువ్వూరు, మార్చి 14, ప్రభాతవార్త:**



సమాజంలో విద్య ఉద్యోగ వర్గాలలో అలాగే రాజకీయాలలో కూడ మహిళలు రాణించాలని రాయలసీమ మహిళా శక్తి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా శ్రామిక పోరాట దినం సంధర్భంగా సభ నిర్వహించారు. ఈ సభలోకార్యదర్శి వనిపెంట మహబుబ్ బీ మాట్లాడుతూ సమాజంలో మహిళలు వివక్షకు గురౌతున్నారని, అలా జరగకుండా వారి హక్కులను గుర్తించి సభ్యసమాజంలో మహిళలు ఉన్నత స్ధాయిలో ఉండే విధంగా చూడాలన్నారు.మహిళ చదివితే కుటుంబం బాగుపడుతుందని దాంతో దేశం బాగుపడుతుందన్నారు. మార్చి 14వ తేదిన అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సంధర్భంగా ఈ సమావేశం నిర్వహించి మహిళలను చైతన్య వంతులనుచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిదేవి, హరిత, వెంకటనారాయణ, జయరామ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు అమలు చేయాలి

**దువ్వూరు, మార్చి 14, ప్రభాతవార్త:**



రెండు, మూడు రోజుల్లో సార్వత్రిక ఎన్నిలకు గాను నోటిఫికేషన్ విడుదల అవుతుందని అప్పటి నుండి ఎన్నికల నిబంధనలను అమలు చేయాలని ఎంపీడీఓ సుగుణ శ్రీ అన్నారు. గురువారం స్ధానికఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ నోటిఫికేషన్ విడుదల అయిన వెంటనే గ్రామాల్లో కాని, గ్రోడ్ల వెంబడి కాని రాజకీయ పార్టీలకు చెందిన ఫోటోలు, నాయకుల ఫోటోలు, జెండాలు ఉండరాదన్నారు. అలాగే గ్రామ సచివాలయం, పంచాయతీ కార్యాలయాల్లోనూ ఏవైన రాజకీయ నాయకులు ఫోటోలు ఉంటే వాటినితొలగించాలన్నారు. నిభందనల మేరకు ప్రచారం చేసుకునే విధంగా చూడవలసిన బాధ్యత కార్యదర్శులపై ఉందన్నారు. గ్రామాల్లో పరిస్ధితులను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలోఈఓపీఆర్డి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు ప్రజల వల్లే తనకు టిడిపి అభ్యర్థిత్వం ఖరారు
## మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా తనకు ఖరారు కావడానికి ప్రొద్దుటూరు ప్రజల అభిమానం వల్లనే అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిత్వానికి స్థానిక టిడిపి నాయకులు ఆశావహులుగా ఉన్నారని, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుచేసిన పలు సర్వేలలో 72శాతం ప్రజలు తన అభ్యర్థిత్వాన్ని ప్రజలు బలపరిచారని తెలిపారు. మొదటి నుండి తెలుగుదేశం పార్టీ అధిష్టానం గెలుపు గుర్రాలకే ఖరారు చేస్తానని చెప్పడంతెలిసిందని, అందులో భాగంగా ప్రజలమద్దతు అధికంగా ఉన్న తనకు టికెట్ ఖరారు చేసిన టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు గార్లకు, నారా లోకేష్ బాబుకి అచ్చంనాయుడు గార్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోఅభ్యర్థిత్వాలను ఆశించి భంగపడ్డ నాయకులను కలుపుకొని వెళ్లి ప్రచారం కొనసాగిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చేలా చేస్తామని పరస్పరిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్‌లో నందు చికిత్స పొందుతున్న సావిత్రి అనే మహిళకు కాలి ఆపరేషన్ కొరకు ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యూఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మణ్‌రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం సభ్యుడు వినోద్‌కుమార్ రెడ్డి అనే యువకుడు చేత ఓ పాజిటివ్ రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్‌మోరె లక్ష్మన్‌రావు, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ మునీంద్రా, వినోద్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. రక్తదాన అయినటువంటి వినోద్‌కుమార్ రెడ్డికు ప్రత్యేక ధణ్యవాదాలు తెలిపారు. రక్తం కావాలసిన వారు 82972 53484, 91822 44150 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## వైఎస్సార్‌సీపీ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులుగా సాయి నారాయణ రెడ్డి

**బద్వేలు అర్బన్, మార్చి 14 (ప్రభాతవార్త):**





వైఎస్సార్ జిల్లా విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా చాపాటి సాయి నారాయణరెడ్డి నియామకం పట్ల గురువారం ఎమ్మెల్సీ డిసి.గోవిం దరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, వైసీపీ యువ నాయకులు దేవసాని ఆదత్యరెడ్డి , వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డితో పాటు పలువురు అభినందించారు. వైసీపీ హయాంలో చాపాటి సాయినారాయణరెడ్డి అనేకసంవత్సరాలనుంచిపార్టీకి సేవలందించి నందుకు గాను గుర్తించి పార్టీ జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులుగా నియమించడం పట్ల సాయినారాయణ రెడ్డికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే ఎన్నికలలో పార్టీ బలోపేతానికి తన శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. గురువారం బద్వేలు నియోజకవర్గస్థాయిలో పలువురు ఆయనను అభినందించారు.

## నాగాయపల్లెలో పోషణ పక్వాడా

**పెండ్లిమర్రి, మార్చి 14, ప్రభాతవార్త:**



మండలంలోని నాగాయపల్లి పంచాయతీలో గురువారం పోషణా పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపూర్ణ ఆరోగ్యంలో భాగంగా చిరుదాన్యాల గురించి, వాటి ప్రాముఖ్యత గురించి నిత్య జీవితంలో ఉపయోగించుకోవాలని అలాగే పండ్లు, కూరగాయలు, ఏ విధంగా ఉపయోగించాలో సి.కె.దిన్నె ప్రాజెక్టు సీడీపీవో రమాదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కల్పన, భ్యాలత, సుధారాణి, స్కూలు టీచర్లు, ఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట
### - బీసీ భవన్‌ను ప్రారంభించిన మంత్రి, ఎంపీ, మేయర్

**కడప కార్పొరేషన్, మార్చి 14, ప్రభాతవార్త:**



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్నారని, ముఖ్యంగా బీసీలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని బీసీలకు పెద్ద పీట వేశారని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబులు అన్నారు. గురువారం కడప రిమ్స్‌లోని బీసీ భవన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే కడప జిల్లాతో పాటు కడప నగరం కూడా అభివృద్ధి జరుగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, మార్కెట్ యారడ్డు డైరెక్టర్ బంగారు నాగయ్య, నాయకులు సుదర్శన్‌రెడ్డి, సుబ్బరాయుడు, శివ యాదవ్, షిండే రవిచంద్ర రావు, రామచంద్రయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజులు, మహిళా అధ్యక్షురాలు నారాయణమ్మ, పస్తం అంజి, బీసీ నాయకులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## అరాచక పాలనకు చరమగీతం పాడుదాం..
### - టీడీపీ అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి

**తంబళ్లపల్లె, మార్చి 14, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి దౌర్జన్యాలు, భూ కబ్జాలు, మైనింగ్, ఇసుక మాఫియా అరాచక పాలనకు చరమగీతం పాడుదామని తంబళ్లపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ధీమాగా చెప్పారు. గురువారం ఆయన తంబళ్లపల్లె టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మద్దిరెడ్డి కొండ్రెడ్డి స్వగృహంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సీనియర్ నాయకుల సమక్షంలో ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో గత ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. నాటి టీడీపీ ప్రభుత్వంలో రూ.2వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయగా నేటి వైకాపా ప్రభుత్వం తంబళ్లపల్లెలోని సహజ వనరుల దోపిడీని కొనసాగించి అడ్డగోలుగా దోచుకున్నట్లు చెప్పారు. ఈ అరాచక ప్రభుత్వానికి నూకలు చెల్లాయన్నారు. టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైకాపా నాయకులు దోచుకున్న పేదల భూమిని వారికి పంచి పెట్టి అక్రమ సంపాదనను కక్కిస్తామన్నారు. రాష్ట్ర కార్యదర్శి కొండ్రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు తెదేపాకు బ్రహ్మరథం పడుతున్నారని వైకాపా పాలన పట్ల విసుగు చెందారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను అధిక మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. వైకాపా పాలనలో ఇబ్బందులు పడిన కార్యకర్తలు నాయకులను అన్ని విధాలా ఆదుకుంటామని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డప్పరెడ్డి, ములకల చెరువు కన్వీనర్ పాలగిరి సిద్ద, కురబలకోట కన్వీనర్ వైజీ సురేంద్ర, నియోజకవర్గ బీసీ సెల్ కన్వీనర్ చిన్నికృష్ణ, సీడ్ మల్లికార్జున, ఆరు మండలాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొజ్జవారిపల్లె టిడిపిలో ఆనందోత్సహాలు

**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త:**



మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి తెలుగుదేశం పార్టీ టికెట్ కేటాయించడంతో మండలంలోని బొజ్జవారిపల్లె గ్రామంలో ఉప్పరపల్లె గ్రామ మాజీ సర్పంచ్ ఎస్.లక్షుమయ్యఆధ్వర్యంలో గురువారం రాత్రి భారీ స్థాయిలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లక్షుమయ్య మాట్లాడుతూ గతంలో పాతిక సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవంఉన్న వరదరాజుల రెడ్డి వంటి అనుభవశాలికి తెలుగుదేశం పార్టీ టికెట్ కేటాయించడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, చెన్నూరు షర్ఫుద్దీన్, మహబూబ్ బాష, సద్దాం, దస్తగిరి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో ఎమ్మెల్యే రాచమల్లు సమక్షంలో వైసీపీలోకి చేరికలు

**ప్రొద్దుటూరు, మార్చి 14, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో స్ధానిక టిడిపి నాయకులు పుత్తా సుబ్బారెడ్డి, పుత్తా లక్ష్మి నారాయణ రెడ్డి సోదరులు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సమక్షంలోగురువారం వైయస్సార్ కాంగ్రేస్ పార్టీలో చేరారు. ముందుగా వారిని వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. గతంలో టిడిపి గెలుపుకోసం కృషి చేసిన వారు దాదాపు 500మంది వైసీపీలో చేరడంతో వార్డులోవైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ మరింత బలోపేతమైంది అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కడపఎంపీ అవినాష్ రెడ్డి బావమరిది గండ్లూరు వీర శివారెడ్డి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం అండదండలతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
## ప్రతి ఓటరు వారి ఓటు ధైర్యంగా వేసుకునేలా చేస్తాం
### చిలకలూరిపేట సభ తర్వాత జగన్ పతనం ప్రారంభం
### రాష్ట్ర భవిష్యత్తు కోసమే బిజెపితో పొత్తు

**పులివెందుల ప్రభాత వార్త**



కేంద్రం అండదండలతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని వచ్చే ఎన్నికల్లో బిజెపి, జన సేన కూటమి సహాయంతో ప్రతి ఓటరు తమ ఓటును ధైర్యంగా వేసుకునేలా అవకాశం కల్పిస్తామని,చిలక లూరి పేట లో జరిగే కూటమి సభ తర్వాత జగన్ పతనం ప్రారంభం కానున్నది అని పులివెందుల తెదేపా అసెంబ్లీ అభ్యర్థి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం పులివెందుల పట్టణంలోని తెదేపా కార్యాలయం నందు బిజెపి మరియు జనసేన పార్టీల నాయకులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నుంచి విముక్తి కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసమే బిజెపితో పొత్తుకు వెళ్తున్నామని దేశమంతా అభివృద్ధి చెందాలంటే కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అవసరమని ప్రస్తుతం దేశమంతా ప్రధాని మోడీ హవా కొనసాగుతుందని అందుకే రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బిజెపితో తెదేపా ,జనసేనలు కలవడం జరిగింది అన్నారు. ఈనెల 17వ తేదీన చిలకలూరు పేటలో జరిగే మహాసభకు చంద్రబాబు నాయుడు తో పాటు ప్రధాని నరేంద్ర మోడీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరుకానున్నారని ఆరోజు నుంచే జగన్ పతనం ప్రారంభమవుతుందని వారన్నారు. మళ్లీ పొరపాటున జగన్ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉనికికే ప్రమాదమని మేధావులు ప్రజలు భావిస్తున్నారని కావున రాక్షస పాలన నుంచి విముక్తిని కల్పించేందుకే కూటమి సిద్ధంగా ఉందన్నారు. వైకాపా నాయకులు సింహం సింగల్ గా వస్తుందని చెబుతూనే బిజెపి జనసేన తెదేపా కూటములు ఏర్పడకుండా అడ్డుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేసి విఫలం అయింది అన్నారు. పులివెందులలో ఇప్పటివరకు ఎప్పుడూ కూడా ప్రతి బూతులో ఏజెంట్లు కూడా లేని పరిస్థితిని కానీ బిజెపి జనసేన కలయికతో ఈసారి ఎన్నికల్లో ప్రతి బూతులో కూడా సైక్లింగ్ నిర్వహించకుండా ఒక ఏజెంట్ను నిలబెడతామని తద్వారా ప్రతి ఓటరు ధైర్యంగా తన ఓటును వినియోగించుకునే అవకాశం కల్పించి తీరుతామన్నారు. కూతమిలో ఏ చిన్న సమస్య వచ్చిన మూడు పార్టీలు సమన్వయం చేసుకోవడానికి ఒకరిని కోఆర్డినేటర్ గా నియమించుకుంటామన్నారు. మూడు పార్టీల నాయకులతో ప్రతి మండలంలో సమన్వయం చేసుకుంటూ వచ్చే ఎన్నికల్లో రాజ్యస పాలన అందిస్తున్న వైకాపా పార్టీకి బుద్ధి చెప్పేందుకు కృషి చేస్తామని పులివెందుల గెలుపే లక్ష్యంగా మూడు పార్టీల నాయకులు కలిసి పని చేస్తామని అన్నారు. అంతకుమునుపు బిజెపి నాయకులకు తెలుగుదేశం కండువాలు, తెదేపా నాయకులకు బిజెపి కండువాలు, జనసేన కండువాలు కప్పుకొని తమ స్నేహబంధాన్ని తెలిపారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశి భూషణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ అనేది కేంద్ర ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని అందువల్లనే తెదేపాతో జాతీయ నాయకులు కలవాల్సిన అవసరం ఉన్నందున కలవడం జరిగిందన్నారు. పార్టీ ఆదేశాల మేరకు పులివెందుల ప్రాంతంలో ఉమ్మడి అభ్యర్థిగా ఎవరిని ఉన్నా వారి గెలుపుకు సాయి శక్తుల కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తెదేపా నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన 11వ ఆవిర్బవ దినోత్సవం

**: రైల్వేకోడూరు, అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త:**



జనసేన పార్టీ 11వ ఆవిర్బవ దినోత్సవాన్ని పురస్కరించుకొని రైల్వేరోడూరు పట్టన కార్యాలయం నందు ముత్యాల కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమల ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని జనసేన పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వారి సంతోషాన్ని పంచుకున్నారు. మరి కొద్ది రోజుల్లో రానున్న ఎన్నికల్లో జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి పొత్తుతో ఈ రాష్ట్రం ప్రతి నియోజకవర్గంలో ఊహించని విధంగా విజకేతనం ఎగురవేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అలాగతే రైల్వేకోడూరు లో జనసేన, టిడిపి, బీజేపి ఉమ్మడి కార్యాచరణతో అన్యూహ్య రీతిలో ఉమ్మడి అభ్యర్థిని అత్యదిక మెజార్టీతో గెలిపించడానికి ఇప్పటికి ప్రజలు నిర్ణయించుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కో ఆర్డినేటర్ కుప్పాల జ్యోతి, అమర్నాథ్ అంకి శెట్టి మని, దళిత నాయకుడు నగరి పాటి మహేష్, కనువర్తి శంకరయ్య శివకుమార్, కె.వి నాగేంద్ర పల నాగేంద్ర, గిరిధర్, ప్రభాకర్, విశ్వనాథ్, రమేష్ రెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ 11వ ఆవిర్బవ దినోత్సవ వేడుకలు
## అధికార వైసిపి పార్టీని గద్దె దించడమే జనసేన పార్టీ లక్ష్యం
## రాష్ట్ర అభివృద్ధి ప్రయోజనాల దృశ్య టిడిపితో పొత్తు

**సిద్ధవటం మార్చి 14, ప్రభాతవార్త:**

సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట మూడు రోడ్ల కూడలిలో జనసేన పార్టీ 11వ ఆవిర్బావ దినోత్సవ సందర్భంగా మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ ఆధ్వర్యంలో జన సైనికులు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచ పేలుస్తూ జనసైనికుల మధ్య భారీ కేక్ కట్ చేసి 11వ ఆవిర్బవ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొట్టే రాజేష్ మాట్లాడుతూ సీట్ల కోసం, పదవుల కోసం మా రాష్ట్ర నాయకులు ఎప్పుడు కూడా ఆలోచించే వ్యక్తి కాదని కేవలం రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపి పార్టీతో పొత్తు పెట్టుకున్నారని వైసిపి అధికార పార్టీని గద్దె దించడానికి వ్యూహంలో భాగంగా నిర్ణయం తీసుకున్నారని మాకు ఎన్ని సీట్లు ఇస్తే అధికార పార్టీకి నష్టమేంటని మిమ్ముల్ని గద్దె దించడానికి జనసేన, తెలుగుదేశం బిజెపి ఉమ్మడి ప్రణాళికతో పవన్ కళ్యాణ్ ప్రజల ముందుకు వెళ్తున్నారని మండల అధ్యక్షుడు రాజేష్ తెలియజేశారు ..ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు, బీగాల సేబ్రహ్మణ్యం పసుపులేటి కళ్యాణ్ నవీన్ కుప్పాల వెంకట సుబ్బయ్య ఆవుల రాజా షేక్ మహబూబ్ భాషా బాబి నాగేంద్ర గని రవి తదితర జనసేన తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు,



## ప్రజారంజక పాలన జగనన్నకే సాధ్యం
### :సచివాలయ వ్యవస్థతో పాలనకు నూతన మెరుగులు
### : యువ నాయకులు ఆదిత్యరెడ్డి

**బద్వేలు అర్బన్, మార్చి 14 (ప్రభాతవార్త):**

ప్రజారంజక పాలన జగనన్నకే సాధ్యమైందని, మరోసారి గెలిపిస్తే ఈ పాలనను సుస్తిరం అవుతుందని వైసీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి తెలిపారు. గురువారం బద్వేలు మండలంలోని చింతపుత్తాయపల్లె గ్రామంలో మున్సిపల్ చైర్మెన్ రాజగోపాల్‌రెడ్డి, ఎంపీపీ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దీవెన కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే సుధ,ఎంపీ అవినాష్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఆదిత్యరెడ్డి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను తూ.చ. తప్పక సంక్షేమ పథకాలను సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి కుటుంబం వద్దకే తీసుకుపోయిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే సాధ్యమైందన్నారు. ముఖ్యంగా ప్రతి పేదవాడి కుటుంబంలో ఉన్నత చదువులు చదువుకోవాలని ప్రతి విద్యార్థికి అవసరమైన అన్ని రకాలమౌలిక వసతులు, అమ్మఒడి, ఫీజు రీఎంబర్స్ మెంటు, విద్యాదీవెన, వసతి దీవెన, వైఎస్సార్ విద్యాకానుక, పేదలందరికీ ఇళ్లు, పెన్షన్లు, వైఎస్సార్ కళ్యాణమస్తుతో పాటు ప్రజలకు మెరుగైన పాలన అందించేలా ఏ రాష్ట్రంలో లేని విధంగా జరుగుతుందని వైసీపీ మేనిఫెస్టోలో ప్రతి పథకాన్ని చేరవేసిన ఘనత ముఖ్యమంత్రికే సాధ్యమైందన్నారు. కావున ప్రజలందరూ మరోసారి జగనన్న ముఖ్యమంత్రి చేసుకోవాలని, ప్రజా దీవెన కార్యక్రమంలో గడపగడపకు తిరుగుతూ గత ప్రభుత్వానికి, వైసీపీ ప్రభుత్వానికి జరిగిన అభివృద్దిని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వంకెల పోలిరెడ్డి, జిల్లా యువజన విభాగం అధక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ కేశవరెడ్డి, రమేష్‌బాబు, ఉపాధ్యక్షులు చాపాటి సాయి నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, చెన్న క్రిష్ణారెడ్డి, సింగమాల వెంకటేశ్వరరెడ్డి , వాకమళ్ల నారాయణరెడ్డి (బాబు)తో పాటు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి

**బద్వేలు, మార్చి 14 ప్రభాతవార్త :**



పట్టణంలోని బీసీ బాలుర వసతిగృహాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు సాధికారిక అధికారి డాక్టర్ బ్రహ్మయ్య ఆకిస్మకంగా తనిఖీ చేశారు . వసతిగృహాన్ని పరిశీఇలించి విద్యార్థులకు అందించే ఆహారంపై అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టోర్ రూమును పరిశీలించి నాణ్యత గల వస్తువులు వాడుతున్నారా లేదా అనేదానిపై వసతిగృహ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే 10వ తరగతి విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. వసతిగృహంలోని అన్ని గదులను పరిశీలించారు. రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతిగృహంలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలపై నిర్లక్ష్యం చేయవద్దని మెనూ ప్రకారం విద్యార్థులకు బోజన వసతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి నాగదాసరి ప్రసాద్ ఉన్నారు.

## పల్స్ పోలియో నిధులు వైద్య సిబ్బందికి పంపిణీ
### - వార్తకు స్పందన

కలికిరి, మార్చి 14, ప్రభాతవార్త: మండలంలోని మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్య సిబ్బందికి ఎట్టకేలకు వైద్యాధికారి డా.చిన్నరెడ్డప్ప పల్స్ పోలియో నిధులను పంపిణీ చేశారు. ఇటీవల వార్త మినీలో పల్స్‌పోలియో నిధులు వైద్య సిబ్బందికి అందని ద్రాక్షేనా అన్న వార్త ప్రచురితమైంది. స్పందించిన వైద్యాధికారి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన వెంటనే వైద్యసిబ్బందికి పంపిణీ చేశారు. దీంతో వైద్యసిబ్బంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

